# 3

# సువార్తికులపట్ల అత్యధికమైన భక్తికి స్వస్థత అవసరమైయున్న ఓ సంఘము

## (1 కొరింథీయులకు 3:1-23)

బహుశ కొరింథీ సంఘములో గల ప్రాథమిక సమస్య సువార్తికులపట్ల గల అత్యధికమైన అభిమానం, భక్తి చూపుట వలన వచ్చిన విభజనను గూర్చియే ఉండవచ్చు. సంఘసభ్యులు క్రీస్తును అనుసరించుటకు బదులు “నేను పౌలువాడను”; “నేను అపొల్లోవాడను”; “నేను కేఫావాడను” అని చెప్పుకొనుచూ క్రీస్తును కాక సువార్తికుని అనుసరించుచున్నారు (1:12, 13). వారు కొంత మందిని వారి యొక్క ఉద్రేకము, వాక్చాతుర్యము, జ్ఞానమునుబట్టి ఇతరులకంటే గొప్పవారిగా ఎంచిరి, 1 కొరింథీయులకు 3వ అధ్యాయములో పౌలు ఈ విషయాన్ని నేరుగా ఖండించాడు. పౌలు ఎట్లు ఈ పరిస్థితిని సంభాషించెను, మరియు నేడు అదేవిధమైన సమస్యకు ఎట్లు విరుగుడును పొందగలము?

### అప్పటి సమస్య

3వ అధ్యాయము ప్రారంభములో పౌలు ఈ సమస్యకైన కారణమును ఎత్తి చూపెను (3:1–4).

#### ఈ సమస్య యొక్క అంతర్గత కారణం: ఆత్మీయ వ్యభిచారము

పౌలు చెప్పినట్లు కొరింథీయులు వారివారి సువార్తికులను బట్టి విడిపోవుటకు గల కారణము ఆత్మీయ వ్యభిచారము. వారు ఆత్మయముగా పిల్లలైయున్నారు. వారు ఇంకను ఎంతగా పరిపక్వత చెందనివారైయున్నారంటే పౌలు వారికి పెద్దల బలమైన ఆహారమును అందించలేకపోయి, ఇంకను పాలతోనే వారిని పెంచుటకు బలవంతపెట్టబడెను.

మనము పౌలు యొక్క వర్ణనాత్మకమైన రీతిని అర్థముచేసుకొనగలము. ఇద్దరు పిల్లలు: “మా నాన్న మీ నాన్నకంటే పెద్దవాడు”; “మా నాన్న మీ నాన్న కంటే బలమైనవాడని”; “ఆయన కాదు ఈయన”; అని ఒకరితో ఒకరు పోట్లాడుకొనుటను ఊహించవచ్చు. అలాగే ఈ పెద్దవారు కూడ “పౌలు చాలా తెలివైనవాడు”; అని “కాదు అపొల్లో తెలివైనవాడని”; “కాదు పేతురు మంచి ప్రసంగికుడనే”! “ఆయన కాదు అని!” “అవును ఆయనే” అని వారి యొక్క సువార్తికులను బట్టి గొడవపడుచున్నారు. పౌలు వారి యొక్క అత్యధిక భక్తిని చూసిన విధానము ఇట్టిదే.

పౌలు వారియొక్క ఆత్మీయ వ్యభిచారమును వారు ఆత్మ సంబంధులై లేరు, కానీ “శరీర సంబంధులై” యుండి “కేవలము మనుష్యులే” అనే మాటలలో (3:1, 3) వివరించాడు. ఆత్మసంబంధియైన మనుష్యుడు – ఆత్మసంబంధియైన విషయాలపై ఆసక్తిచూపును మరియు దేవునికి అంగీకారమైన జీవితమును జీవించుటకు ఆత్మచే నడిపించబడినవాడైయుండును.

శరీరసంబంధియైన మనుష్యుడు ఆత్మ సంబంధమైన విషయాలు గూర్చి చింతించడు, కానీ కేవలము శరీరము యొక్క కోరికలను నెరవేర్చుకొనుటను గూర్చి చింతించుదురు. వారు తమను తాము ఆ వాంఛలకు అప్పగించుకొందురు ఫలితముగా వారి జీవితము పాపముతో నిండియుండును. "కేవలము మనుష్యులైన" వారు పరిశుద్ధాత్మునిచే నియంత్రించబడరు, కానీ కేవలము భూసంబంధమైన విషయాలపై దృష్టిని సారించనివారిగా వ్యవహరించుదురు. ప్రత్యేకమైన సువార్తికుని అనుసరించుట ఆత్మీయ వ్యభిచారమును నిరూపించును, మరియు ఆ విధమైన అసూయ, కలహములు ఎవరు "శరీరసంబంధమైనవారో" లేదా ఎవరు "ప్రకృతి సంబంధియైన మనుష్యులైనవారో వర్ణించును" (2:14) అని పౌలు చెప్పాడు.

**ఈ సమస్యకు పరిష్కారము (1): సువార్తికుని యొక్క పనిని అర్థము చేసుకొనుట**

తరువాత పౌలు సువార్తికుని పట్ల మాత్రమే అత్యధికమైన స్వామి భక్తిని చూపుటయనే సమస్యకు పరిష్కారమును అందించెను. వారు ఎవరినైతే అనుసరించుచున్నారో వారి యొక్క పనియేమియో అర్థము చేసుకొనునట్లుగా వారికి సహాయం చేయుటకు ప్రారంభించెను. ఆయన వారిని "దేవుని జతపనివాడు" అని పిలిచాడు (3:9), మరియు సువార్తికులు ఏం చేస్తారో ఎలా చేస్తారో 3:5-17 వచనాలలో తెలియచేసాడు.

సువార్తికులనేవారు కేవలము "పరిచారకులే" (3:5); వారు యజమానలుకాదు, ప్రజలు నమ్ముటకు వీలు కలుగునట్లుగా వారు దేవునిని సేవించెదరు.

పౌలు రెండు విధములుగా సంఘమును చిత్రీకరించెను. రెండు సందర్భాలలో కూడ సువార్తికుల యొక్క పాత్రను గూర్చి మాట్లాడాడు.

*మొదటిది, సంఘమనేది సంఘములోని పనివారు అందరూ పనిచేసే ఒక పొలము అని పౌలు చెప్పాడు (3:5-9).* "నేను నాటాను" మరియు "అపొల్లో నీరు పోసాడని" ఆయన చెప్పాడు (3:6). కొందరు ఒక విధమైన పనిచేయుదురు ఇతరులు వేరేవిధమైన పని చేస్తారు. కొంతమంది సువార్తికులు లేదా దేవుని సేవకులు మంచిగా నాటెడివారైయుండవచ్చు. అనగా కొత్తగా పని ప్రారంభించెడివారైయుండవచ్చు.[1] ఇతరులు నీరుపోయుటయందు లేదా అప్పటికే ఉన్న సంఘాలు బలంగా నిర్మించుటలో ప్రవీణ్యము కాంచినవారైయుండవచ్చు. ఏది ఏమైనప్పటికిని "వృద్ధి కలుగజేసివాడు దేవుడేనని" పౌలు చెప్పాడు. "కాబట్టి వృద్ధి కలుగజేయు దేవునిలోనే గాని, నాటువానిలోనైనను నీళ్లు పోయువానిలోనైనను ఏమియు లేదు" (3:7)! కేవలము దేవుడు మాత్రమే ఘనతకు అర్హుడు!

మనుష్యులను అనుసరిస్తున్నవారికి ఈ భావము యొక్క అర్థమేమి? కేవలము దేవుడు మాత్రమే మహిమకు మరియు ఘనతకు అర్హుడు కాబట్టి, తమ హీరోలు కేవలము ఓటమని అంగీకరించు అప్రాముఖ్యమైనవారని వారు సమ్మతించిరా. పనివారు అందరూ కూడ సమానమే. ప్రతివారు పనికి బహుమానము లేదా జీతము పొందుదురు కానీ ఘనత మహిమలు కేవలము దేవునికొక్కడికే చెందవలెను. తరువాత పౌలు తాను దేనిని గూర్చి మాట్లాడుచున్నాడో తన పాఠకులు అర్థంచేసుకొంటారని స్థిరపరచెను. అదేమనగా: "మేము దేవుని జతపనివారమైయున్నాము; మీరు దేవుని వ్యవసాయమును దేవుని గృహమునైయున్నారు" (3:9). ఆయన కొరింథీలో ఉన్న క్రైస్తవులు "దేవుని గృహమని" చెప్పుట ద్వారా విస్తరించి మాట్లాడెను.

*రెండవదిగా, పౌలు అత్యంత విలువగల గృహముగా సంఘమును చిత్రీకరించెను (3:9-17).* సంఘము గృహమైనట్లైతే (3:9) దానిని నిర్మించినవారు పౌలు మరియు అపొల్లో వలె పనివారైయున్నారు.[2] పౌలు "నేర్పరియైన శిల్పకారునివలె" పునాది వేసెను, మరియు ఇతరులు దానిపై కట్టిరి.

పౌలు యొక్క ఉదాహరణ కట్టువారు జాగ్రత్తగా కట్టునట్లుగా జాగ్రత్తవహించునట్లుగా కట్టువారిని హెచ్చరించుచున్నది (3:10). పునాది యేసు క్రీస్తే (3:11).[3] ఆ కట్టడములోకి కట్టబడినవారు దానిని కట్టనవసరమైన సరుకు.[4] ఆరు రకములైన పదార్థాలు జ్ఞాపకము చేయబడినది. సంఘ సభ్యులు అనేవారు కట్టడముగా నిర్మితమైన కట్టడము: ఇక్కడ ఆరు రకాలైన ముడిపదార్థాలు జ్ఞాపకము చేయబడినాయి. అవి: మూడు అమూల్యమైనవి మరియు విలువగలవి ("బంగారం, వెండి, విలువైన రాళ్ళు"), కాగా తక్కిన మూడు సాధారణమైనవి ("కఱ్ఱ, గడి, కొయ్య") అన్నియూ కూడ అగ్నిచే పరీక్షించబడును (3:12, 13). మూడు విలువైన పదార్థాలు అగ్ని వలన కాల్చబడవు, కానీ తక్కిన సాధారణ పదార్థములు అగ్నిచే కాల్చివేయబడునని పౌలు తెలియజేసెను.

3:13లో జ్ఞాపకము చేయబడిన అగ్ని, తీర్పు దినమున రానున్న పాతాళలోకపు అగ్నికి సమానమైనదికాదు.[5] పౌలు మొదటి శతాబ్దములో శ్రమలు హింసలు వంటి సాధారణమైన శ్రమలను గూర్చి మాట్లాడుచున్నాడు. కొన్ని శ్రమలు మరియు హింస క్రైస్తవులను బలపరుచును, మరికొన్ని సార్లు అవే శ్రమలు సహోదరులు పడిపోవునట్లుగా చేయును. తేడాలకుగల కారణమేమి? అది క్రైస్తవులు ఎలాంటివారు - అనగా బంగారము, వెండి మరియు విలువైన రాళ్ళువలే సహించే గుణమును కలిగిన వంటివారా లేదా బలహీనమైన, కఱ్ఱ, కొయ్య లేదా గడ్డి వాటి వంటివారా.

తన ముడి సరుకును లేదా పదార్థమును కట్టడముగా నిర్మించుటలో పెట్టిన వ్యక్తి ఆ సరుకు అగ్నిచే పరీక్షించబడిన తరువాత మిగిలినవాటినిబట్టి జీతము పొందును (3:14). ఒకవేళ అతడు నిర్మించినది నాశనమైనట్లైయితే - అతని పని కాల్చివేయబడును - మరియు అతనికి నష్టము కలుగును - అయినను అతడు తన మట్టుకే తాను రక్షించబడును (3:15). 3:14, 15లోని జీతము మరియు నష్టములనేవి తన జీవితమునకు సంబంధిచినవి. ఒక సువార్తికుడు తాను మార్చిన వ్యక్తులు ఎన్నో శ్రమలలో కూడ విలువగలిగిన విశ్వాసముగా జీవించినారు అని తెలుసుకున్నప్పుడు అతనికి పూర్తి సంతృప్తి లభించును. ఒకవేళ తను కష్టపడి చేసిన పనివారు దేనికి పనికిరాక తిరిగి లోకము తట్టు తిరిగి లోకములో కలిసిపోయినట్లైతే అతడు గొప్ప నష్టమును చవిచూచును. అతని పని నాశనమైననూ అతడు మాత్రము రక్షించబడును. మన రక్షణ మనము వాక్యము - అందించిన మరియు బాప్తిస్మము యిచ్చిన ప్రజల యొక్క అవిశ్వాసముపై ఆధారపడి ఉండదు.

సువార్తికుని యొక్క జీతము మరియు నష్టములు పౌలుచే మార్చబడినవారితో కలసి పౌలు చెప్పినదానిని నొక్కి చెప్పుతున్నాయి: "ప్రతివాడు దాని మీద ఏలాగు కట్టుచున్నాడో జాగ్రత్తగా చూచుకొనవలెను" (3:10) అను మాటను ప్రత్యేకపరచి చూపుచున్నది! మొదటిగా, మనము పౌలువలే "నేర్పరియైన" వారిగా ఉండుటకు చాలా తెలివి, నేర్పరితనముతో నిర్మించవలెను. రెండవదిగా, మనము బోధించినవారు తప్పిపోవుటవలన మనము నష్టపోదుము అనే భావన రాకుండునట్లుగా మనము జాగ్రత్త కలిగియుండవలసినవారమైయున్నాము. సరియైన

విధానములో, దేవుడు పనిని చేయుటకు మనము దేవుడు మనకిచ్చిన జ్ఞానమును తప్పక ఉపయోగించవలెను.

అతడును మరియు ఇతర సువార్తికులును కట్టాలనుకుంటున్న కట్టడమును పౌలు గుర్తించాడు, అదేమనగా "దేవుని ఆలయము" (3:16). "ఎవరైనను దేవుని ఆలయమును పాడుచేయాలుకుంటే దేవుడు వారిని నాశనమును చేయునని" (3:17) కూడ చెప్పాడు. దేవుని ఆలయమే సంఘము (ఎఫెసీయులకు 2:21, 22 చూడుము).[6] కాబట్టి ఎవరైతే సంఘమును విడదీయాలనుకుంటున్నారో లేదా ఎవరైతే సంఘమును నాశనము చేయాలనుకుంటున్నారో దేవుడు వారిని కూడ నాశనము చేయునని పౌలు చెప్పుచుండవచ్చును.

కొరింథీ సంఘములో ఉన్నవారు తమ సువార్తికుల పట్ల చూపుచున్న అత్యంత ఆసక్తి, భక్తి అనే సమస్యను పరిష్కరించడానికి ఎలా పైన చూపిన సందర్భము సహాయము చేయును? పైన చూపిన మొదటి రూపకాలంకారమువలే అనగా సంఘమును పొలముతో పోల్చిన ఉదాహరణ సువార్తికునిపై దృష్టిని అంతటిని తీసుకొని వెళ్ళి వృద్ధిని కలుగజేసి పంట దయచేయు ప్రభువుపైనే కేంద్రీకరించబడునట్లు, ఈ పోలిక కూడా – అనగా సంఘమును కట్టడముచే పోల్చిన పోలిక కూడ – సువార్తికునిపై గల దృష్టినంతటిని తీసి కట్టబడిన కట్టడము పైననూ, అనగా సంఘము, సంఘులో ప్రతి వ్యక్తిపై కేంద్రీకరించబడింది. సువార్తికుడు కాదు కానీ సంఘమే దేవుడు నివసించు ప్రదేశము! సంఘ సభ్యులలో సువార్తికుని యొక్క జీతము గానీ నష్టమును గాని నిర్ణయించుదురు. *కాబట్టి, కొరింథీయులు సంఘమును కట్టుటకు– అనగా దేవుని ఆలయమునకు విలువ ఇవ్వవలెను గానీ – ఆ కట్టడమును కట్టుటలో కేవలము సాధనములైన వారికి కాదు.*

**సమస్యకు పరిష్కారము (2): జ్ఞానము యొక్క ఖచ్చితమైన నిర్వచనం**

తరువాత పౌలు, తను తన పత్రికలో ఇంతకుముందే తరచూ జ్ఞాపకము చేసిన – ఈ లోక జ్ఞానము దేవుని యొక్క "వెఱ్ఱితనమునకు" పోల్చుటయనే విషయానికి చేరుకున్నాడు (3:18–20).

మనుష్యుని యొక్క జ్ఞానము దేవునిదృష్టికి వెఱ్ఱితనము మరియు దేవునియొక్క జ్ఞానము కూడ మనుష్యుకి వెఱ్ఱితనముగా తోచును.[7] కాబట్టి ఎవడైననూ నిజముగా జ్ఞానవంతుడైనట్లైయితే (దేవుని దృష్టిలో) అతడు సువార్తను అనగా వెఱ్ఱితనముగా తోచు సిలువ సందేశమును అంగీకరిస్తూ (1 కొరింథీయులకు 1:21) మనుష్యుని దృష్టిలో వెఱ్ఱివాడు కావలెను.

ఈ ఆలోచన సువార్తికుల పట్లగల అత్యధికమైన ఆసక్తి రెండవ విరుగుడును లేదా పరిష్కారమును సూచించును. కొరింథీయులు గనుక నిజమైన జ్ఞానమును అర్థము చేసుకొనగలిగినట్లైయితే, అప్పుడు వారు సవార్తికుల ఉద్వేగము, జ్ఞానములను విలువలను బట్టి వారు – ఒకరితో ఒకరిని పోల్చుటను విడిచిపెట్టవలెను. అయితే జ్ఞానము, ఉద్రేకము అను ప్రమాణికులు ఆనాటి గ్రీకుల – రోమా ప్రపంచములో అంగీకరించబడినప్పటికీ, క్రైస్తవులు మాత్రము పౌలు, అపొల్లో మరియు కేఫా మరియు ఇతరులను కేవలము దేవుని సందేశకులుగా మాత్రమే అంగీకరించవలెను.

**సమస్యకు పరిష్కారము (3): క్రైస్తవులు కలిగియున్న వాటిని అభినందించుట**

ఈ సమస్యకు మూడవ పరిష్కారము తరువాతి మూడు వచనాలలో కనుగొనబడింది 3:21–23. పౌలు సువార్తికులను గూర్చియైన చర్చను "కాబట్టి యెవడును మనుష్యులయందు అతిశయింపకూడదు; సమస్తమును మీవి" (3:21) అని చెప్పుటతో ముగించెను. క్రైస్తవులు ఎందుకు మనుష్యుల యందు ఆతిశయించకూడదు? పౌలైనను, అపొల్లోయైనను, కేఫాయైననూ "సమస్తమును మీవి" (3:22). కానీ పర్యవసానంగా ఈ సహోదరులు "నేను పౌలువాడనని లేదా అపొల్లోవాడనని, లేదా కేఫావాడనని" చెప్పుకొనుచున్నారు. ఫలితముగా, పౌలు, "మీరు పౌలుకుగాని, లేదా అపొల్లోకు గాని లేదా కేఫాకుగాని చెందినవారు కారు, వారే మీకు చెందినవారు![8] మనుష్యులయందు అతిశయించినప్పుడు, మీరు మీ సొంత హక్కులను, తెలుసుకొనుటకు మరియు మీకు కలిగియున్న అనుభవము, మరియు ఆస్తి, ధనమును అర్థము చేసుకొనుటకు విఫలమగుచున్నారు."

"సమస్తమును మీవి" (3:21) అని కొరింథీయులు అర్థము చేసుకొనవలసినవారైయున్నారు, అనగా దేవుడు మాత్రమే దేనినైనా మరియు ప్రతిదానిని కూడా సంఘము యొక్క ప్రయోజనము కొరకు ఉపయోగించగలడు.[9] సమస్తమును దేవుని యొక్క ఆధీనములో కలవు.

అయితే సువార్తికులను అనుసరించుటను గూర్చి ఏంటా? కొరింథీయులు ఏ ఒక్క సువార్తకునియైననూ- అనుసరించకూడదు, ఎందుకనగా సువార్తికులు దేవుని యొక్క ఆధీనములో ఉన్నారు. అలాగే దేవుని పక్షమున ప్రతినిధులుగా పనిచేస్తున్నవారైయున్నారు. ఈ కారణముచే, వారు వారికి నచ్చిన మరియు ప్రియమైన సువార్తయందు మాత్రమే కాక ఏ సువార్తికుడు సాధించిన దేనినిబట్టియైన సంతోషించవలెను. వారు ఒకవేళ పౌలును ఇష్టపడినట్లైతే, వారు అపొల్లో యొక్క పనిద్వార కూడ దీవించబడనివారైయున్నారు. సువార్తికులందరు వారికే చెందినవారు కనుక వారు ఏ ఒక్క సువార్తికునినీ ప్రత్యేకముగా అనుసరించవలసిన అవసరములేదు.

## ఇప్పుడున్న సమస్య

సువార్తికుల పట్ల చూపుచున్న అత్యధికమైన ఆసక్తి, భక్తి ఇంకను సమస్యగానే ఉందా? క్రైస్తవులు ఎప్పుడు కూడా విడిపోయే అవకాశము కలదు ఎందుకనగా కొంతమంది క్రైస్తవులు కొందరిని అనుసరించడానికి ప్రయత్నించగా, మరికొందురు తాము అనుసరించుటకు వేరొకరిని ఎంచుకొందురు.

**సమస్య ఇప్పుడును ఉండుట**

వ్యక్తుల యొక్క ప్రభావము వలన ఎక్కువ మొత్తములో మత శాఖలు మరియు వివిధ రకములైన సిద్ధాంతములను అనుసరించే విధానము మొదలైనవి. ప్రజలు మార్టిన్ లూథర్‌ను అనుసరించే లూథరన్‌లుగా మారిపోయారు. లేదా వారు జాన్ క్యాల్విన్‌ను అనుసరించిరి కాబట్టి వారు క్వాల్వనిస్టులుగా మారిపోయిరి. ఈ రోజులలో కూడా మత సంబంధమైన లోకములో ప్రజలు సువార్తికుని యొక్క ప్రఖ్యాతిని బట్టి ఏదో ఒక గుంపుకు చేరుతుంటారు దాదాపు ప్రతి పెద్ద సంఘములో ఒక శక్తివంతుడైన సువార్తికుడు తనను వెంబడించడానికి కొంతమందిని తనతోపాటు తీసుకొని వెళ్ళుటతోనే ఆ సంఘులో చీలిక అనేది ప్రారంభమౌతుంది.

ఈ కారణాన్నిబట్టియే స్థానికి సంఘాలు రెండుగా చీలిపోతున్నాయి. ఉదాహరణకు, సంఘ పెద్దలు సువార్తికుడు సంఘమును విడిచివెళ్ళాలి అని నిర్ణయించినట్లైయితే, ఆ సువార్తికుడు ఊరికే వెళ్ళక కొంతమంది తనతో వచ్చులాగున గందరగోళం సృష్టించినాడనుకుందాము దాని ఫలితముగా సంఘము రెండుగా చీలిపోవును! క్రైస్తవులు ఎప్పుడు గొడవపడిననూ సాతాను మాత్రమే గెలుస్తుంటాడు.

**నేటికి పరిష్కారములు**

సువార్తికుల పట్ల అత్యంత ఆసక్తి, భక్తి చూపుటవలన భేదాలు, కక్షలు అనే సమస్య నేడు కూడా ఉంది. అయితే దాని గూర్చి ఏం చేయాలి? 1 కొరింథీయులకు 3వ అధ్యాయములోని సందేశముతో ప్రారంభించవచ్చు.

1. అత్యధికమైన ఆసక్తివలన కలిగిన ఈ కలహాలు అనేవి ఆత్మీయ పరిపక్వత లేని, ఆత్మీయ ప్రజలైయుండవలసినవారిలో శరీర సంబంధమైన వైఖరి ఉన్నదనుటకు సూచిక. మనము తప్పక ఎదిగి ఆత్మీయముగా పరిపూర్ణులము కావలెను.

2. సంఘమునుకు వృద్ధి కలుగజేయువాడు సువార్తికుడు కాదు కానీ; దేవుడే వృద్ధి కలుగజేస్తూ సమస్త మహిమ ఘనతలకు అర్హుడు! సువార్తికుడనేవాడు దేవుని వ్యవసాయంలో పనివాడు, మరియు దేవుని ఆలయ నిర్మాణకుడు, మరియు యేసుక్రీస్తు సువార్తను ప్రకటించువాడు. అతడు నాటతాడు, నీరుపోస్తాడు, కడతాడు, మరియు సువార్త ప్రకటిస్తాడు; తరువాత కోతకాలం వచ్చును. మనము సువార్తికుని యొక్క పనిని బట్టి ఆనందించవచ్చు, మరియు అతడు కలిగియున్న నైపుణ్యమును బట్టి దేవునికి కృతజ్ఞతలు తెలుపవచ్చును, మరియు దేవునికి మహిమ చెల్లించవచ్చును.

3. ఇతర సువార్తికులు మా ప్రియమైన సువార్తికునికంటే ఎక్కువగా అభిమానాన్ని చూరగొనుచున్నారని “అసూయ, కలహాలను” (3:3). ప్రదర్శించుటకంటే మనము ప్రతి సువార్తికుని యొక్క పనినిబట్టి వారిని అభినందించవలెను. ఒక విధముగా వారు మనందరకి చెందినవారు. ఏ సువార్తికుని ద్వారా సాధించబడినదైనను అది మనకు ప్రయోజనము చేకూర్చును. మరియు మనము దాని విషయమై కృతజ్ఞులమై యుండవలసినవారమై యున్నాము.

**ముగింపు**

సువార్తికుల యెడల అత్యంత అధికమైన ఆసక్తిని, భక్తిని కనుపరుచుటయనే సమస్యకు శ్రేష్ఠమైన పరిష్కారము ఏమనగా, మనము ఎవరిని అనుసరించుచున్నాము అనే విషయం గుర్తుంచుకొనుట కూడ చేర్చబడియుంది. మనము క్రీస్తు అనుచరులము! దేవుని యొక్క వర్తమానికులు దేవునిని గూర్చి నేర్చుకొనుటలో మరియు మనలను దేవునికి సమీపముగా చేయుటలో మనకు సహకరించినపుడు వారిని బట్టి మనము దేవునికి కృతజ్ఞతాస్తుతులు తెలుపవచ్చు. మనలను క్రీస్తు వైపు కాక తమపైకి మలచుకొనునట్లు మనము ఎప్పుడు సువార్తికులకు అవకాశమివ్వరాదు. ఒకవేళ మనము అవకాశమిచ్చినట్లైయితే, కలహము, అసూయ మరియు ప్రమాదములు వేచివుండును. పౌలును లేదా అపొల్లో లేదా కేఫాలను కాక – కేవలము క్రీస్తును మాత్రమే అనుసరించుదాము!

సూచనలు

[1]వాస్తవానికి అది పౌలు యొక్క పరిచర్య మరియు అతనికి ఇవ్వబడిన వరమైయున్నది (రోమీయులకు 15:20 చూడుము). [2]ఈ రూపకాలంకారములో "శిల్పకారుడు" అను ప్రాథమికముగా సువార్తికులను మరియు పౌలు, అపొల్లో వంటి బోధకులను ప్రాతినిధ్యము వహించుచుండగా, దానిలో సంఘము కొరకు పాటుపడు సువార్తికులు కూడ చేర్చబడియున్నారు. [3]పేతురు క్రీస్తును ఒప్పుకొనుటయనే పునాదిపై మాట్లాడిన సందర్భమైన మత్తయి 16:13–19లో గల వచనములను పోల్చుము. "క్రీస్తును" మరియు ఆయన "సిలువ వార్తను" ప్రకటించుట ద్వారా పౌలు కొరింథీలో సంఘమునకు పునాది వేసెను. క్రీస్తుకును మరియు సంఘమునకు సంబంధించిన సరియైన ప్రతి బోధ కూడా ఈ పునాదిలో చెప్పబడింది. [4]కట్టడమును నిర్మించడానికైన వేరువేరు ముడి పదార్థములు వేరువేరు సంఘ సభ్యులుగా తర్జుమా చేయబడినది (Richard E. Oster, Jr., *1 Corinthians,* The College Press NIV Commentary [Joplin, Mo.: College Press Publishing Co., 1995], 98; James Burton Coffman, *Commentary on 1 and 2 Corinthians* [Austin, Tex.: Firm Foundation Publishing House, 1977], 47-48.) దీనికి ప్రతిగా మరికొంతమంది వేరువేరు ముడిపదార్థము వేరు వేరు రకాల బోధలకును లేదా కట్టుటలో తీసుకొనవలసిన జాగ్రత్తలను గూర్చి క్రైస్తవులకు హెచ్చరికలను చెప్పిరి. [5]చాలా మంది వ్యాఖ్యాన కర్తలు "ఆ దినము" (3:13) అను దానిని రెండవ రాకడ అనగా "క్రీస్తు ఆగమన దినము, తీర్పు దినమని" విశ్వసించిరి (Leon Morris, *The First Epistle of Paul to the Corinthians,* The Tyndale New Testament Commentaries [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1973], 68). ఏది ఏమైనప్పటికీ, ఇవ్వబడిన నిర్వచనము 3:14, 15లోని "జీతము" మరియు "నష్టములను" వివరించుటను సులభ తరము చేసినది. ఇంకా ముందుకు వెళ్ళినట్లైయితే – "అగ్ని" అనేది 1 పేతురు 1:7లోని శ్రమలు మరియు శోధనల కొరకై ఉయోగించ బడింది. ఒకవేళ "ఆ దినము" అనునది "ప్రభువు దినమైనట్లైయితే" "జీతము" మరియు "నష్టము"లనే వివరించేవిగా ఉండును. లేదా పరలోకములోని జీతము యొక్క హెచ్చు తగ్గులను సూచించును. [6]3:16, 17లోని "ఆలయము" అనే మాట అనేక తర్జుమాలలో క్రైస్తవుల యొక్క భౌతిక శరీరమని సూచించినను, 3:16, 17లో మాత్రమే అలా భౌతిక శరీరానికి సూచించినది కాదు. [7]తన యొక్క మాటను నిరూపించుకొనుటకు పౌలు రెండు పాత నిబంధన వాక్యములను ఎత్తి చూపాడు. 19వ వచనములో ఆయన యోబు 5:12, 13 మరియు 20వ వచనములో ఆయన కీర్తనలు 94:11నుండి ఎత్తి చూపాడు. [8]William Barclay, *The Letters to the Corinthians,* The Daily Study Bible, 2nd. ed. (Edinburgh: St. Andrews Press, 1954; reprint, Philadelphia: Westminster Press, 1956), 39. [9]"సమస్తమును" అనేది దేవుని యొక్క ఉద్దేశాలు, మరియు తాను విమోచించిన ప్రజలకొరకైన ప్రణాళికలు సమస్తము విశ్వసించినవారి ప్రయోగము కొరకు సమస్తమును వారికి చెందినవి" అనే దృకృథములో చూడవలెను (W. Harold Mare, "1 Corinthians," in Frank E. Gaebelein, ed., *The Expositor's Bible Commentary,* vol. 10, *Romans–Galatians* [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1976], 209). రోమీయులకు 8:38, 39తో పోల్చుము.